కర్నూలు । నంద్యాల
వార్త
11 ఏప్రిల్, 2025 శుక్రవారం పేజీలు 4

## జగన్ అసత్యప్రచారాలు మానుకోవాలి : ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్తః** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు భద్రత సరిగా కల్పించడం లేదని చెప్పడం సిగ్గుచేటని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు ఎంపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల ఆల రాప్తాడు పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినా భద్రత సరిగా లేదని పోలీసులను విమర్శలు చేయడం సరికాదన్నారు. అసత్య ప్రచారాలను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మానుకోవాలని ఎంపీ హితవు పలికారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులకు ఎలాంటి భద్రత కల్పించలేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తు జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలుచేయడమేంటని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, టిడిపి నాయకులు వలి, దేవ శంకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్తః** ఆర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. భూ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌కు తరలి వచ్చిన అర్జీదారుల నుండి మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపుడి సత్తిబాబులు వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. గుంటూరుకు చెందిన మహమ్మద్ సుభాని గ్రీవెన్స్‌లో నేతలకు ఆర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తు లాలపేట చిన్నబజారు ఏరియాలో ఉన్న తన స్థలాన్ని అందులో వున్న రేకుల షెడ్‌ను గుడివాడ వెంకట అప్పారావు అతని గుండాలు అక్రమించి తనను చంపుతానని బెదిరిస్తున్నారని దయచేసి తనకు న్యాయం చేయాలని వాపోయాడు. ప్రకాశం జిల్లా పెద్ద దొర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన అమ్మిరెడ్డి వెంకటేష్ గ్రీవెన్స్‌లో నేతలకు ఆర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తు గత వైసీపీ పాలనలో తాము గ్రామంలో సీసీ రోడ్ల పనులు చేయడం జరిగిందని దానికి సంబంధించిన బిల్లులు రూ.50 లక్షలు ఇప్పటికి రాలేదన్నారు. అనంతపురం జిల్లా కంబదూరు మండలం వైసిపల్లి గ్రామానికి చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తు గత ప్రభుత్వంలో తమ గ్రామంలో జరిగిన రీసర్వే తప్పుల తడకగా ఉండడం వల్ల డ్రిప్ పరికరాల కోసం అన్‌లైన్‌లో నమోదుకు అటంకం కలుగుతుందని ఈసమస్యను త్వరగా పరిష్కరించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.



# పదవి ఒకరిది.. పెత్తనం మరొకరిది..!?

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదోడి.. సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో కొత్త ఇళ్ల నిర్మాణాల కోసం కొత్త ఇళ్లను మంజూరు చేసింది ఆదోని నియోజకవర్గం లో దాదాపు 3000పై చిలుకు లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇల్లునిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు మంజూరు కావాలంటే ఇంటి పత్రాలు లేక పొజిషన్స్ సర్టిఫికెట్ తప్పనిసరి అని నిబంధనలు పెట్టడంతో ఇల్లు నిర్మించుకోవాలనుకున్న లబ్ధిదారులు పొజిషన్ సర్టిఫికెట్ల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పరుగులు పెడుతున్నారు దీన్ని ఆసరాగా మార్చుకున్న కొందరు మధ్యవర్తులు. కొంతమంది తలారులు. కొందరు వీఆర్వోలు పట్టాలు మంజూరు కావాలంటే పై స్థాయి అధికారులకు ముడుపు అప్ప చెప్పుకోవాలనే సాకుతో రూ వేలల్లో లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేస్తున్నట్లు ఆరోపణలు వినిస్తున్నాయి. ముడుపు అప్పజెప్పని లబ్ధిదారులను నాన ఇబ్బందులు గురి చేస్తున్నట్లు కొందరు లబ్ధిదారులు లబోదిబోమంటూ వాపోతున్నారు.

- పైసలు ఇవ్వనిదే పనులు జరగనీ వైనం.
- రెవెన్యూ లో పనికో రేటు ఫిక్స్..?
- పట్టాలు కావాలంటే ముడుపు అప్ప చెప్పాల్సిందే.







**ఆదోని ఏప్రిల్10 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం లోని ఒక రెవెన్యూ గ్రామంలో ఒక తలారి పొజిషన్ సర్టిఫికెట్ల వసుళ్ల పర్వంగా పెట్టుకొని పొజిషన్ సర్టిఫికెట్లు పట్టాల వ్యవహారాన్ని వ్యాపారంగా మార్చుకొని రూ వేలలో డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణ ఆయన డబ్బులు అడిగిన సంగతి ఎవరికైనా చెప్తే తమకు పొజిషన్ సర్టిఫికెట్ రాకుండా చేస్తానని బెదిరించినట్లు సమాచారం ఆ వ్యక్తి తలారి కావడంతో గ్రామంలో లబ్ధిదారులు వసూళ్ల విషయాన్ని మింగలేక కక్కలేక ఆయన అడిగిన కాడికి ముడుపు అప్పజెప్పి పొజిషన్ సర్టిఫికెట్లను తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పదవి ఒక్కరిది పెత్తనం మరొకరిది. తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగస్తుల కంటే బయటి వారిదే పతనం ఎక్కువ అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాలకు సంబంధించిన తలార్లు ఒకరైతే పెత్తనం మాత్రం వేరే వారు చలయిస్తూ రెవెన్యూ రికార్డుల్లో సమాచారాన్ని తెలుసుకొని వీఆర్వోలను అనుకూలంగా అలవర్చుకొని కొన్ని అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ఏదైనా పని జరగాలంటే గ్రామాలకు సంబంధించి ఆ పెత్తందారులకు ముడుపు అప్పులు అప్పజెప్పితే తప్ప పనులు జరగడంలేదని ఆరోపణలు. బయటి వారికి పెత్తనం ఇవ్వకుండా అడ్డకట్ట వేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నది ప్రశ్నగా మిగిలింది. అసలైన వారిని విధులకు రప్పించకపోవడంతో పలు అనుమానాలకు కూడా తావిస్తోంది. పై స్థాయి అధికారులే వీరిని ప్రోత్సహిస్తున్నారా లేక వారే వస్తున్నారా ఏదేమైనాప్పటికీ పదవి ఒక్కరిది పెత్తనం మాత్రం ఇంకొకరిది అన్నది మాత్రం బలంగా వినిపిస్తుంది. ఇకనుంచైనా ఈ బయట వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సింది.

### అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం..

**: తాసిల్దార్ శివ రాముడు**



పొజిషన్ సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నారన్న సంగతి తమ దృష్టికి రాలేదని ఆ విధంగా చేస్తే చర్యలు తీసుకుంటామని ప్రజలు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తాసిల్దారును సంప్రదించవచ్చని తెలిపారు

## అప్పుల బాధ తాళలేక..

- పురుగుల మందు తాగి కూలీ ఆత్మహత్య
- వలస వెళ్లిన చోటనే ఘాతుకం



**గోనెగండ్ల,ఏప్రిల్,10, ప్రభాతవార్త** అప్పుల బాధ తాళలేక వలస వెళ్లిన చోటనే పురుగుల మందు తాగి బైలుప్పల గ్రామానికి చెందిన తలారి చిన్న రంగన్న (41) ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు గోనెగండ్ల మండల బైలుప్పల గ్రామానికి చెందిన తలారి చిన్న రంగన్న తన భార్య కుటుంబ సభ్యులతో కలసి గత నెల మొదటి వారంలో గుంటూరు జిల్లా కట్ట చెరుకూరు మండలం చింతపల్లిపాడు గ్రామంకు బతుకు తెరువు కోసం వలస వెళ్లారు.అక్కడ మిర్చి పని చేసే వారు.అయితే చిన్న రంగన్నకు స్వంతగ్రామం బైలుప్పలలో కూలీ పని చేసి జీవనం సాగించేవాడు.ఆయనకు దాదాపు రూ.15లక్షల వరకు అప్పు ఉంది.అప్పుల బాధ భరించలేక బతుకు తెరువు కోసం భార్య రాములమ్మ, కుమారుడు,కూతురుతో కలసి గత నెల మొదటి వారంలో గు ంటూరు జిల్లాకు వలస వెళ్లారు. అయితే అప్పులు ఇచ్చిన వారికి ఎలా అప్పులు చెల్లించాలని ప్రతి రోజు కుటుంబసభ్యుల దగ్గర బాధపడేవాడు.మానసిక వేదనకు గురయ్యేవాడు. దీంతో గత నెల 31వ తేదిన రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు తాగాడు దీన్ని గమనించిన కుటుంబసభ్యులు, చికిత్స నిమిత్తం గుంటూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకు వచ్చారు.అయితే చికిత్స పో ందుతూ గురువారం తెల్లవారు జామున కొలుకోలేక మృతి చెందాడు.భార్య రాములమ్మ గుంటూరు పోలీస్‌స్టేషన్‌లో ఫీర్యాదు చేశారు.గురువారం బైలుప్పలో దహనసంస్కరాలు చేసినట్లు బంధువులు తెలిపారు.

## రైతులకు శాపంగా మారిన.. స్మాల్ ఇండస్ట్రీ

- రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలోని అటవీప్రాంతంలో ఊరుపేరులేని స్మాల్ ఇండస్ట్రీ..!
- ఇండస్ట్రీ నుంచి భరించలేని దుర్వాసన



**నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలంలో స్మాల్ ఇండస్ట్రీ రైతులకు శాపంగా మారింది. కొలిమిగుండ్ల మండలం రాంకో సిమెంటు ఫ్యాక్టరీసమీపంలో అటవీప్రాంతంలో ఊరు, పేరులేని స్మాల్ ఇండస్ట్రీ నుంచి వచ్చే దుర్వా సనతో నీరు, గాలి కలుషితమై విషంగా మారుతున్నాయి. ఈ ఫ్యాక్టరీ చుట్టుప్రక్కల 20కిలో మీటర్ల మేర గాలి, నీరు కలుషితం అవుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్వాసన పీల్చుకున్న వెంటనే అక్కడి రైతు స్పృహ కోల్పోతున్నారు. క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులకు బలైపో తున్నారు ప్రజలు. పాడిపశువుల పరిస్థితి ఇదే తరహాలో ఉంది.**

**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి :** రాంకోసిమెంటు దగ్గరలో దాల్మియా సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యం వారి స్మాల్ ఇండస్ట్రీ నుంచే దుర్వాసనను భరించలేకపో తున్నామని పరిసరాల్లోని వారు వాపోతున్నారు. పచ్చనిపొలాల్లో పశువులు మేసిన వెంటనే అనారోగ్యానికి గురవుతున్నాయి. వేసిన పైరు వేసినట్టుగానే పూతలేక పంట పండక రైతులు నరకయా తన అనుభవిస్తున్నారు. తమ గోడు వినేవారే లేరా? మాప్రాణాలు కాపాడే వారే లేరా అని అక్కడి రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఈ వాసనే ఇలానే కొనసాగితే అక్కడ నివసించే ప్రజలకు క్యాన్సర్, శ్వాసకోశవ్యాధులు, 100 సంవత్సరాలు బతకాల్సిన వారు పది సంవత్సరాల కంటె ఎక్కువ కాలం బతకరని వాపోతున్నారు. తమ గోడు ఎవరికి విన్నవించుకో వాలో అర్థం కావడం లేదని రైతులు అంటున్నారు. అక్కడికి వెళ్లిన పత్రికా విలేకరులకు అక్కడి గ్రామాలకు సంబంధించిన పెద్దమనుషులకు తమ వంతు దాల్మియా యాజమాన్యంనకు సంబంధించిన బ్రహ్మయ్య డబ్బులు ఇచ్చి వారి నోరు మూయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధనాపేక్షతో రైతులు, ప్రజల జీవితాలతో ఆడుకుంటూ దాల్మియా సిమెంటు ఫా ్యక్టరీ యాజమాన్యం వారు. ఒక ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తే ప్రజలకు ఉద్యోగావకాశాలు కలి ్పంచాలి. కాని ఇక్కడ ప్రజలు అనారోగ్యానికి దారితీస్తున్న ఇండస్ట్రీ. ఉద్యోగం ఇవ్వము. అనారోగ్యం ఇస్తాం. ఎవరి ఆరోగ్యం ఎలాపోతే మాకు ఏమి. సంపాదన మాకు ముఖ్యం అనే ధోరణిలో బ్రహ్మయ్య ప్రవర్తిస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాంకో సిమెంటు కర్మాగారం సమీపంలో వ్యవసాయ పిప్పి, జొన్న కంది, వేరుశనగ, శనగలు, రైతులు పబండించిన ఏ పంటైనా వృథా కాకుండ ఆ పిప్పిని కొనుగోలు చేసి వాటితో కెమికల్ రీసైక్లింగ్ చేసి వివిధ ఫ్యాక్టరీలకు ఎగుమతి చేస్తారు. దాల్మియా సిమెంటు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆదాయం వస్తున్న మాట అటుంచితే అయితే అక్కడ నివసిస్తున్న రైతులకు ప్రాణహాని, అనారోగ్యానికి గురవుతున్నారు.

## నిరుద్యోగలకు ఉపాదిని కల్పించడమే లక్ష్యం : మంత్రి ఫరూక్

**: మెగాజాబ్‌మేళాను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్**






**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** జుగ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో గురువారం మెగాజాబ్‌మేళాను నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల బొమ్మలసత్రం నందు నిర్వహించిన జాబామేళాను ప్రిన్సిపాల్ డా.శశికళ, పిడిడిఆర్‌డిఏ శ్రీధర్‌రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సిఇఓ వేణుగోపాల్, డిఎస్‌డిఓ శ్రీకాంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు ముఖ్యఅతిథులుగా. రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి. ఫరూక్, జిల్లా కలెక్టరు జి.రాజకుమారిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ నియోజకవర్గ, చుట్టుప్రక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీయువకులు మెగాజాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14కంపెనీలు జాబ్‌మేళాలలో పాల్గొన్నాయని, సుమారు 589కిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, ప్రతినెల జాబ్‌మేళాను నిర్వహిస్తారన్నారు. 20లక్షల ఉద్యోగాలు ఐదు సంవత సరాల్లో ఇవ్వాలనేది తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారాలోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని, ప్రతి నిరుద్యోగికి ఉదో ్యగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. తనకు తెలిసిన హైదరాబాద్ కంపెనీలను నంద్యాలకు రప్పించి జాబ్‌మేళా నిర్వహి స్తామని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ నంద్యాలలో జాబ్‌మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా గొప్పవిషయమన్నారు. చాలా కంపెనీలు మన నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. వారికి కావాల్సిన స్కిల్స్ ఉంటే కంపెనీవారు ఉద్యోగ అవకాశం కల్పిస్తారన్నారు. చదువుకునేటప్పుడు చెడుదారులు పట్టకూడదని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. చదువు పరంగా నంద్యాల జిల్లాలో చాలా స్కూల్స్, కాలేజిలు ఉన్నాయని, ఎవరు చదువును ఆపకూడదన్నారు. అందరు చదవాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. అలాగే చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం ఎప్పుడు ముందుటుందని తెలిపారు. జాబ్‌మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉద్యోగం పొందడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు.

## రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్



**సిబెళగల్, ఏప్రిల్10, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని సర్వే నంబర్ 754లో జరుగుతున్న రీ సర్వేను కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, ఆర్డీఓ కిడారి సందీప్ కుమార్‌తో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం సర్వేనంబర్ 754లో రైతులతో మాట్లాడారు. సిబెళగల్‌లో పండించే పంటల గురించి రైతులతో చర్చించారు. అనంతరం వ్యవసాయాధికారులతో మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల గురించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అనంతరం సర్వే నిర్వహిస్తున్న బ్లాక్ 754లో విస్తీర్ణ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, రీ సర్వే నిర్వహించే ముందు ఖచ్చితంగా రైతులకు ఒక రోజు ముందుగానే సమాచారం అందించాలని గ్రామ సర్వేయర్‌లకు సూచించారు. రైతుల అనుమతితోనే రీ సర్వేని కొనసాగించాలని రీ సర్వేలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకూడదని గ్రామ సర్వేయర్‌లకు కలెక్టర్ సూచించారు.

**కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ :** సిబెళగల్ మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని గురువారం కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని వసతులు, సదుపాయాలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలోని వసతుల గురించి విదా ్యర్థినిలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు ఉన్నత చదువుల పై అవగాహన కలి ్పంచారు. మనిషి తలరాతను మార్చేది కేవలం విద్య మాత్రమేనని విద్యార్థినిలకు సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని చదువుకోవాలని విద్యార్థినిలకు సూచించారు.





తరగతిలో ఉన్న చెత్త పై ఉపాధ్యాయుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం భోజనశాల, స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లోని సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఉప్పు నాణ్యమైనదికాదని పాఠశాల సిబ్బంది పై, వంట ఏజెన్సీల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటలో వాడే ఉప్పును క్వాలిటీ కంట్రోల్ రూమ్‌కు పంపించి పరీక్షలు నిర్వహించాలని ఆర్డీవోకు సూచించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రభుత్వం సూచించిన మెను ప్రకారం విదా ్యర్థినిలకు ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కస్తూర్బా పాఠశాల నుండి రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారి వెంకట్ ప్రకాష్‌కు సూచించారు. అదే విధంగా మండలంలోని పోలకల్ నుంచి ఎమ్మిగనూరుకు డబుల్ రోడ్డు వేయాలని గ్రామస్థులు కోరారు. సిబెళగల్ మండలం వెనుకబడిన మండలమని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సీట్ల పెంపు అంశాన్ని పరిశీలించాలని గ్రామస్తులు కలెక్టర్‌ను రంజిత్ భాషను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారులు ఎ.డి.మునికన్నన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సుబ్బారెడ్డి, టిఎఫ్‌డిఐ విజయ కుమారి, ఎంపిడివో రాణెమ్మ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ పురుషోత్తముడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, పిఆర్ఏఈ వెంకట ప్రకాష్, ఈఓఆర్డీ ఈశ్వరయ్య స్వామి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ నాగభూషణం, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన ఫీల్డ్‌అసిస్టెంట్ కుటుంబానికి రూ.5లక్షలు

- ఎస్‌వి.మోహన్‌రెడ్డి, ఎంఎల్‌ఏ విరూపాక్షిలకు చెక్కును అందజేసిన జగన్

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ఆలూరు మండలం అరికేర గ్రామంలో ఇటీవల హత్యకు గురైన ఫీల్డ్‌అసిస్టెంట్ కురువబండారి ఈరన్న కుటుంబానికి వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరపున రూ.5లక్షల చెక్కును కుటుంబానికి అందజేస్తున్నామని వైకాపా నాయకులు గురువారం తెలిపారు. వైయస్ ఆర్‌కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి చొరవతో తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరపున రూ.5లక్షల చెక్కును జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి, ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరూపాక్షికి అందించారు. ఈ చెకు ్కను మృతుడు బండారి ఈరన్న కుటుంబానికి అందజేస్తామని వారు తెలిపారు. హత్యకు గురైన ఫీల్డ్ అసిస్టెంట్ బండారు ఈరన్న కుటుంబానికి రూ.5ల క్షల చెక్కును జగన్ ఇవ్వడంతో ప్రత్యేక చొరవతీసుకున్న ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షికి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు జిల్లా కమిటీ నాయకులకు, స్థానిక నాయకులకు బాధిత కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కన్వీనర్లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, తాజామాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇంధన వనరుల అభివృద్ధి కోసం రైతులు సహకరించాలి

**- 37 జీవో ప్రకారమే లీజు చెల్లింపులు ఉంటాయి**
**- ఎవరికి ఎలాంటి అపోహలు వద్దు**
**- అసైన్డ్ కమిటీ ఆమోదం పట్టాల భూములకు మాత్రమే చెల్లింపులు ఉంటాయి - ఆర్డీవో నరసింహులు**



**బేతంచెర్ల, ఏప్రిల్10, ప్రభాతవార్త:** రోజు రోజుకు పెరుతున్న ఇంధన వనరుల ఆవశ్యకతలో విద్యుత్ అత్యంత ప్రాధాన్యత కలిగిందని దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న పవన విద్యుత్ ప్లాంట్లకు భూసేకరణ విషయంలో రైతులు సహకరించాలని జీవో 37 ప్రకారం లీజులు ఉంటాయని అసైన్డ్ కమిటీ ఆమోదం పొందిన భూములకు, పట్టా భూములకు మాత్రమే నిబంధనల మేరకు చెల్లింపులు ఉంటాయన్న విషయాన్ని రైతులు గుర్తించాలని డోన్ ఆర్డీవో నరసింహులు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు గురువారం తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఏకోరన్ జీఎం దివాకర్‌రెడ్డిలతో కలిసి ఆర్డీవో ఆరు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ముద్దవరం, గూటుపల్లె, రంగాపురం, ఉసేనాపురం, కొలుములపల్లె, పెండేకల్ గ్రామాల్లో 52 పవన విద్యుత్ టవర్లు ఏర్పాటు చేసేందుకు 347ఎకరాల భూమి అవసరమని కోరినట్లు ఆర్డీవో తెలిపారు. ఇందుకుగాను 280 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించడం జరిగిందని జీవో 37 ప్రకారం రైతులకు సంవత్సరానికి ఎకరానికి రూ.31వేలు ప్రకారం ఒక్కొక్క టవర్‌కు 5.56ఎకరాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసైన్డ్ కమిటీ ఆమోదం పొందిన రైతుల భూములకు, పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతుల భూములకు ఈ లీజులు చెల్లించడం జరుగుతుందన్నారు. లీజును ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 5శాతం పెంచడం జరుగుతుందన్నారు. అసైన్డ్ కమిటీ ఆమోదం పొందని ప్రభుత్వ భూములకు ఎలాంటి లీజు చెల్లింపులు ఉండవని ఆయన అన్నారు. అలాగే టవర్ల ఏర్పాటుకై వాహనాల కోసం వినియోగించే దారులకు సంబంధించిన భూములకు సైతం లీజు చెల్లింపులు జరుగుతాయన్నారు. ఈ లీజు కాలం 29 సంవత్సరాల 11నెలలు ఉంటుందన్నారు. ఏదైనా టవర్లకు మరమ్మతులు అవసరమైనప్పుడు సంబంధిత రైతుకు పంట నష్టం జరిగితే అందుకు పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ విద్యుత్ అవసరాలను గుర్తించి రైతులు సహకరించాలని ఆర్డీవో కోరారు. ప్రతి రైతు తెలుగులో ఉన్న ఒప్పంద పత్రాన్ని క్షుణ్ణంగా చదివి లేదా చదివించుకుని వీఆర్వోల సమక్షంలో సంతకాలు చేయాలని ప్రభుత్వం వైపు నుండి ఆర్డీవోగా తాను, కలెక్టర్ రైతుల పక్షాన సంతకాలు చేయడం జరుగుతుందన్నారు. లీజు అనంతరం సంబంధిత అసైన్డ్ కమిటీ ఆమోదం పొందిన భూములు వారి వారసులకే వర్తిస్తాయని, పట్టా భూములు కలిగిన రైతులు పవన్ విద్యుత్ టవర్లు ఏర్పాటుచేసే కంపెనీలతో అమ్మకాలు లేదా లీజు ఒప్పందాలు చేసుకునేందుకు వారి వారి అభిప్రాయాల మేరకే ఉంటుందన్నారు. డీ పట్టా భూములు, అసైన్డ్ కమిటీ ఆమోదం పొందిన భూములు అమ్మకూడదని ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిన విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. అయితే పలువురు రైతులు తాము దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని వాటికి ఆన్‌లైన్, పట్టాదారు పాసు పుస్తకాలు లేవని చెప్పడం జరుగుతుందని మా జీవనోపాధి ఎలా ఆర్డీవో దృష్టికి తీసుకునివెళ్లగా చట్టప్రకారం భూమిలేని నిరుపేదలకు మాత్రమే గవర్నమెంట్ అసైన్డ్ కమిటీ ఆమోదం భూమిని ఇవ్వడం జరుగుతుందని అది కేవలం శివాజమే అయి ఉండాలని అలాగే లబ్దిదారుడు అదే గ్రామానికి చెందినవారికే ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికిప్పుడు ఆన్‌లైన్‌లో లేనివారిని ప్రభుత్వం భూఆక్రమణదారులుగానే గుర్తిస్తుంది తప్ప హక్కుదారునిగా గుర్తించదన్న విషయాన్ని రైతులు గుర్తించాలని కోరారు. అలాంటి వారికి సంబంధించిన విషయం పై ప్రభుత్వం ఏదైనా ప్రత్యేక ఉత్తర్వులు ఇస్తే ఆ మేరకు వారిని గుర్తించడం జరుగుతందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వీఆర్వో జయశ్వర్, రైతులు, రెవెన్యూ సిబ్బంది, ఏకోరన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ సహకారంతో కేవికే స్టేడియంలో ఉచిత క్రీడల శిక్షణ

**- స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా**



**ఆత్మకూరు, ఏఫ్రిల్10, ప్రభాతవార్త:** కేవికే స్టేడియంలో క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా అన్నారు. గురువారం పట్టణంలోని కేవికే స్టేడియం నందు ఖోఖో అసోసియేషన్ ఏర్పాటు అయిన సందర్భంగా ఖోఖో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టైగర్‌బాబు ఆధ్వర్యంలో స్టేడియంలోని క్రీడాకారులకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలను శ్రీశైలం నియోజకవర్గం క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో శిక్షణ నేర్చుకునే క్రీడాకారులకు భోజన వసతి, హాస్టల్ వసతి కల్పిస్తున్నామన్నారు. వాలీబాల్ క్రీడల నిర్వహకులుగా నిమ్మి కృష్ణయాదవ్, జూనైద్‌బాషాలు ఉంటారన్నారు. ఆసక్తి కలవారు 9391979003 నెంబరును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్‌క్లబ్ సలహాదారులు మోమిన్ మునీర్‌బాష, తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాయబ్ సయ్యద్ అసదుల్లా, టైగర్‌బాబు, జూవేద్, మహెబుబ్, హరియాదవ్, రాజేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయండి

**- న్యాయవాదులకు సూచించిన జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, ఏప్రిల్10, ప్రభాతవార్త;** లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో జడ్జి సమావేశమై మాట్లాడారు. మే 10వ తేదీన స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్, యాక్సిడెంట్ కేసులు, ఫైనాన్స్ కంపెనీకి చెందిన కేసులు, ఇతర పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజీ కాదగిన కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకునేలా చూడాలన్నారు. లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంవోపీ కేసులకు సంబంంఇంచిన న్యాయాదులు, ఫైనాన్స్ కంపెనీకి చెందిన న్యాయవాదులు, ఇతర సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నేడు శివబాష్యం సాగర్ ప్రాజెక్టు సృష్టికర్త వర్ధంతి

**: కొట్టాలచెరువు గ్రామ సమీపంలో రైతులు పెద్దఎత్తున్న కార్యక్రమాలు**
**: రైతుల ఆశయం కోసం తమ జీవితం అంకితం చేసిన శివబాష్యం గౌడ్**



**ఆత్మకూరు, ఏఫ్రిల్10, ప్రభాతవార్త:** ఒక్కప్పుడు నల్లమల అడవి ప్రాంతంలో ఎలాంటి ప్రాజెక్టులు లేక రైతన్నలకు రెండు కారుల పంటలకు సాగునీరు లేక పంటలు ఎండిపోతూ కరువుతో తల్లడిలిపోతున్న రైతన్నల ఆశయాలకు ఊపిరి పోసి శివబాష్యం సాగర్ ప్రాజెక్టు సృష్టికర్త వర్ధంతి సందర్భంగా నేడు ఆత్మకూరు మండల పరిధిలోని వివిద గ్రామాల నుంచి రైతులు పెద్దఎత్తున్న ప్రాజెక్టు దగ్గర వేడుకలను నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా నల్లమల అటవీ ప్రాంత సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించాలనే ఆశయం దృష్టిలో ఉంచుకోని ప్రాజెక్టును పూర్తి చేసిన సృష్టి కర్త శివబాష్యం గౌడ్ అని చెప్పవచ్చు. భీడు భూములను తడిభూములుగా సాగునీరు అందించిన శివబాష్యం గౌడ్ వర్ధంతి పై పలువురు రైతులు సంబరాలు చేసుకునేందుకు ప్రాజెక్టుకు వెళ్తూన్నారు. ఈ నేపథ్యంలోనే మునిమడుగు వాగుపై వర్షం ద్వారా వచ్చే నీరుతో ప్రాజెక్టు నిర్మించాలనే ఆశయంతో ఇరిగేషన్ అధికారులు అప్పటి రాష్ట్ర మంత్రులు, శ్రీశైలం నియోజకవర్గం మాజీ కార్మిక శాఖ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి సహకారంతో ఈ ప్రాజెక్టు పనులను శరవేగంగా కొనసాగించి రైతులకు సాగునీరు అందించే విదంగా కృషి చేశారు. నేడు శివభాష్యం గౌడ్ వర్ధంతి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం నందికొట్కూరు నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున్న రైతులు అక్కడికి చేరుకోని వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు పట్టణ టిడిపి నాయకులు హరిగౌడ్ విలేకరులకు తెలియజేశారు.

## చౌకమసీదు, లతీఫియా మసీదుల మతవల్లిలను సస్పెండుచేసిన వక్ఫ్‌బోర్డు

**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**


రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సిఇఓ ఉత్తర్వుల మేరకు నంద్యాల పట్టణంలోని చౌకమసీదుతో పాటు అనుబంధమైన బాలాజీ కాంప్లెక్సు లతీఫియామసీదును జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ గురువారం ఆధీనంలోనికి తీసుకున్నారు. మసీదుల మతవల్లిలైన ఇమ్రాన్, జావిద్‌లను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు వారు సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి సబిహాపర్విన్, జిల్లా ఇన్‌స్పెక్టర్లు ఇమ్రాన్, వక్ఫ్‌బోర్డు విజయవాడకు చెందిన మురాద్ అన్సారీ, అల్తాఫ్‌హుస్సేన్, ముస్లింమతపెద్ద మనియర్ ఖలీల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ అధికారిణి సబీహాపర్విన్ మాట్లాడుతూ ఇప్పటి నుంచి చౌకమసీదు, బాలాజీ కాంప్లెక్సు నందలి లతీఫియామసీదు తమ ఆధీనంలో ఉంటాయని తెలియజేశారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రోడ్డుకు ఇరువైపు అక్రమించిన అంగళ్లు, తోపుడు బండ్లు, ఎక్కడ పడితే అక్కడ నిలిపే ఆటోలు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నాయని వాటిని స్వచ్ఛందంగా తొలగించుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆళ్లగడ్డ టౌన్ సిఐ యుగంధర్ తెలిపారు. గురువారం పట్టణం ఎస్ఐ నగినా సిబ్బందితో టౌన్ పిఎస్ నుండి ఆచారి కాలనీ వరకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ క్రైం గురించి వివరించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లు, ఆటోలు ఎక్కడ పడితే అక్కడ పెట్టడం జరిగితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన జెబి భీమన్నకు సన్మానం

**- ఐక్య ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం**



**పెద్దకడుబూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జెబి భీమన్నను ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల మండల కమిటీ ఆద్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపియుడబ్ల్యుజె తాలుక ఉపాధ్యక్షులు పుల్లయ్య, ఈరన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు బొగ్గుల సోమన్న, రామన్నలు మాట్లాడుతూ పెద్దకడుబూరు నుండి రాష్ట్ర కమిటీకి భీమన్నను ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఐక్య ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా జర్నలిస్టులంతా కలిసికట్టుగా పోరాడేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు రేషన్‌కార్డులు, ఇంటిస్థలాలు, ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అకిడేషన్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కోశాధికారి ఎంసి నారాయణ, ఏలియాస్, లింగమూర్తి, రాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవకుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బేతంచెర్ల, ఏప్రిల్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె గ్రామ సేవకుడు తలారి చిన్నాన్న(55) కుటుంబానికి రూ.12వేలు ఆర్థిక సహాయాన్ని ఆర్ఐ హేమంత్ కుమార్‌రెడ్డి, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్‌లు గురువారం అందించారు. గత కొంత కాలంగా చిన్నాన్న అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అంత్య క్రియల కోసం ప్రభుత్వం అందించే రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ఆర్ఐ ద్వారా అందించడం జరిగింది. వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు రూ.2వేలు అందించారు. ముందుగా చిన్నాన్న భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## శివపురంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**కొత్తపల్లె, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలంలోని శివపురం గ్రామంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్సీ కాలనీ వాసుల సహాయంతో కొత్తపల్లి సిఎస్ఐ సంఘం పాస్టరేట్ చైర్మన్ రెవ.బి భరత్ దివాకర్ బాబు ఆధ్వర్యంలో 12న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తారక్, ప్రవీన్, సురేష్, ప్రేమ్, విజయ్‌కుమార్‌లు గురువారం తెలిపారు. పోటీల్లో పాల్గొని గెలిచిన జట్లకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీ బహుకరించడం జరుగుతుందన్నారు. 11వ తేది సాయంత్రంలోగ ప్రవేశ రుసుం రూ.600 చెల్లించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 7893030631, 9100684370, 8309936967, 8790372547 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నందీశ్వరస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్10, ప్రభాతవార్త**

త్రయేదశి సందర్భంగా నందీశ్వరస్వామివారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడింది. ప్రతి మంగళవారం రోజున మరియు త్రయేదశి రోజులలో దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయేదశి మరియు బహుళ త్రయేదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. ఈ పూజాదికాలల్లో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. కాగా మొత్తం 34 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక నుండి కూడా భక్తులు ఈ విశేషపూజను జరిపించుకున్నారు. నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ మల్లికాగుండంలోని శుద్ధ జలంతోను అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామివారికి నూతన వస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలు జరిపించబడ్డాయి. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామివారికి సమర్పించారు. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది. నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవరుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, సమయం మొదలైన వాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవా కర్తలే కాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటివి/యు ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియేగం చేసుకోవాలని కొరారు.

## వణుకుడు వ్యాధిని తేలికగా తీసుకోవద్దు

**- ఏప్రిల్ 11 అంతర్జాతీయ పార్కిన్సన్స్ దినోత్సవం**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** పార్కిన్సన్ జబ్బును కంపవాతం అని కూడ అంటారు. ఈవ్యాధి గురించి వేదకాలంలోనే ప్రస్తావించడం జరిగింది. ఆయుర్వేద సంహితంలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి లక్షణాల గురించి వివరించడం జరిగింది. ఈవ్యాధి 18వ శతాబ్దంలో జేమ్స పార్కిన్సన్ అనే ఆంగ్ల వైద్యుడు షేకింగ్ పాల్సి అని పేరుపెట్టినప్పటికి కనిపెట్టిన వారిపేరుతో ఇది ప్రాచుర్యం పొందింది. ఈవ్యాధి గురించి ప్రాథమిక అవగాహన కల్పించడానికి ఆయన జన్మదిన రోజును ప్రపంచ పార్కిన్సన్ దినోత్సవంగా జరుపుకుంటారు. పార్కిన్సన్ జబ్బు రావడానికి గల కారణాలు మనం చేసే పనులన్నింటిని మెదడు నియంత్ర చేస్తుంది. న్యూరాన్ల నుండి అందే సంకేతాల కారణంగా నడవడం, మాట్లాడడం వంటివి చేయగలుగుతాం. ఈవిధంగా నాడీ కణాల మధ్య సమాచార మార్పిడికి డొపమైన వంటి రసాయనాలు అవసరం అవుతాయి. డోపమైన్ అనేది చిన్నమెదడులో సబ్‌స్టాండియా, బ్లాక్‌లో కణాల నుండి ఉత్పత్తి అవుతుంది. పార్కిన్సన్ అనే జబ్బు ఈ కణాలు తగ్గడం వల్ల వస్తుంది. ఏవరికి పార్కిన్సన్ జబ్బు వస్తుంది? పార్కిన్సన్ జబ్బు అనే ఏవరికైనా రావచ్చు ఇది మగవారిలో అడవారి కన్నా ఎక్కువ వస్తుంది. అన్నింటికన్న ముఖ్యమైన కారణం వయసు మీదపడడం.

**ముఖ్యమైన లక్షణాలు:** కదలికలు నెమ్మదిస్తాయి. దీని బ్రాడీకైనేషియా అని పిలుస్తారు. దీని వల్ల నడవడానికి, స్నానం చేయడానికి, దుస్తులు ధరించడానికి ముందుకన్నా ఎక్కువ సమయం తీసుకోవడంతో పాటు ఇబ్బందులు ఎదురవుతాయి.

**వణుకు:** చేతులు, కాళ్లు, తల, తవడ వంటి భాగాలు వణుకుతుంటాయి. సాధారణంగా చేతుల్లో వణుకు మొదలవుతుంది. పనులు చేస్తున్నప్పుడు కాకుండా విశ్రాంతి తీసుకునేటప్పుడు కూడ వణకడం ఈజబ్బుకున్న ప్రత్యేక లక్షణం. వ్యాధి పెరిగేకొద్ది డీప్ బ్రెయిన్ స్టీమ్యూలేషన్ (డిబిఎస్) అపోమోర్ఫిన్ పంప్ థెరపి, లవోడోపా కార్బిడోపా, ఇంటెస్టినల్ జెల్ ఇన్ఫ్యూషన్ థెరఫి వంటి అధునిక చికిత్సలు అవసరం అవుతాయి. సైక్రియాట్రిస్ట్ సలహా తప్పని సరి వ్యాయామం చేస్తు ఆరోగ్యకరమైన జీవనశైలీని పాటించడం ద్వారా మెరుగైన జీవితాన్ని గడపవచ్చు.

## పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు అందరు కలిసి కట్టుగా సహకరించండి



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** వైశాఖ మాసములో నిర్వహించ తలపెట్టిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతము చేయడాని ఇ అందరు కలిసికట్టుగ సహరించాలని గ్రామాపెద్దలు బవిప్రసాద రెడ్డి, వాసగిరిసాయికృష్ణమూర్తి (లాయరుబాబు) గడ్డంనాగేశ్వరరెడ్డి దర్మకర్త గుద్దేటిచిన్న వెంకటసుబ్బారెడ్డి కానాల రవీంద్రారెడ్డి తెలుగు దేశం పట్టణ నాయకులు పెనుగొండ రాజశేఖరు, కరిమద్దిల మురళీలు కోరారు. గురువారము సాయంత్రము స్థానిక పాండురంగ స్వామి దేవాలయంలో స్వామి బ్రహ్మోత్సవాలను ఎలా నిర్వహించాలనే విషయంపై గ్రామపెద్దల సమక్షంలో సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా అలయం లో పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పార్టిలకు అతీతం స్వామి వారి కార్యము కాబట్టి అందరు కలిసి కట్టుగా బ్రహ్మోత్సవాలు విజయవంతము చేయాలని నిర్ణయించారు ఇందులో బాగంగా స్వామి వారి సమక్షంలోనే లగ్న పత్రికను కూడా అలయ పూజారులు వేణుగోపాలస్వామిలు వ్రాశారు దానినిస్వామి పాదాల వద్ద ఉంచి పూజలు అనంతము అందరి చూపించారు. ఈకార్యక్రమంలో యన్‌జిఓ సంఘం రాష్ట్రమాజీ ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి, గడ్డంరామకృష్ణారెడ్డి, ఈఓ ప్రకాశ్‌నాయుడు రాజు, వాసగిరి నాగేంద్రతదితరులు పాల్గొన్నారు. ఇందులో బాగంగా మే నెల 7వ తేదిన బుదవారము రాత్రి కోతిరుణాల, 8తేది గురువారం రాత్రి పేటతిరుణాల, 9వ తేది శుక్రవారము తెల్లవరు జామున 4గంటలకు స్వామి వారి కళ్యాణము, 10వ తేది శనివారము రాత్రి హనుమద్వావాహనము, 11వ తేదినఅదివారము రాత్రి శేషవాహనము, 12వ తేది రాత్రి సింహవాహనము, 13వ తేది రాత్రిగురుడవాహనము, 14వ తేది రాత్రి గజేంద్రవాహనము, 15వ తేది గురువారము ఉదయం11గంటకు పూర్ణాహుతి సాయంత్రం 4గంటలకు రథోలత్సవము, 16వ తేది సాయంత్రము 4గంటలకు మైలతిరుణాల, 17వ తేది ఉదయం వసంతోత్సవమురాత్రి నాగబలితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని దర్మకర్త గుద్దెటి చిన్నవెంకటసుబ్బారెడ్డి (గుండయ్య) చెప్పారు.

## ఘనంగా ముగిసిన రేవనూరు ఉరుసు

**: రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన ముస్లీంలు**



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** రేవనూరు దర్గలో నమ్మకతో ప్రార్ధనలు చేసిన వారికి అ రేవనూరు స్వామి పలితము ఇస్తున్నారనే నమ్మకము ఉంది అందుకే ఇక్కడ ప్రసతి గురువారము ఎంతో ఘనంగా దర్గాలో పూజలు చేస్తారు. ఈ దర్గాకు రాష్ట్ర నలుమూలల నుండి ముస్లీం బారీ సంఖ్యంఒల తరలి వస్తుంటారు అందులో బాగంగా బుద గురువారల్లో ఇక్కడ ఉరుసు కార్యక్రమము నిర్వహించారని వక్ఫ్‌బోర్డు రాష్ట్ర సభ్యులు దర్గా ముత్తవలిగఫార్‌మియా తెలిపారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ప్రతా ఏడాది ఏప్రిల్ మాసము రెండవ వారములో ఇక్కడ ఉరుసు నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఉత్సవిలకు రాష్ట్రంలోని నలుమూల నుండి ముస్లీం సామాజిక వర్గమే కాకుండి ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు కూడా వేలాది మంది తరలివచ్చారని చెప్పారు. బుదవారము గందము గురువారము ఉరుసు(మేలా) జియారత్ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ఈఉత్సవాలలో స్వామి దర్శణము అందరికి ప్రత్యక్షంగా కలిగిందని చెప్పారు. ఈఉరుసు సందర్బముగా కోవెలకుంట్ల సిఐ హనుమంతనాయక్ సారధ్యంలో రేవనూరు యస్ఐ భూపాలుడు బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉరుసును విజయ వంతము చేశారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాండురంగ స్వామి నూతన దర్మకర్త మండలి పూజలు



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** పాండురంగ స్వామి నూతన దర్మకర్త మండలి అలయంలో పూజలు నిర్వహించారు. మే నెల 7వ తేదిన నుండి జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాటించి వలసిన పద్ధతులు విది విదానాలపై అలయంలో చర్చించిన అనంతరము నూతన బాడీని దర్మకర్త గుద్దేటి చిన్నవెంకట సుబ్బారెడ్డి పరిచయము చేశారు అందులో బాగంగా దర్మకర్తగా చిన్నవెంకటసుబారెడ్డినేను కమిటిమెంబర్లుగా కరిమద్దెలక్ష్మినాగేంద్రకుమారు, వాసగిరి మంజు, బివిప్రసాదరెడ్డి, గడ్డంనాగేశ్వరరెడ్డి గుద్దెటి చెన్నకేశవరెడ్డి బాలాజిసింగ్, కొమ్ము్రరాజు రంగడు, ఓబుళపు వెంకటసుదర్శణరెడ్డి, నరసింహమూర్తి, వాసగిరి అమరనాద్‌లను పరిచయము చేస్తు బ్రహ్మోత్సవాలు వీరి సమక్షంలో నిర్వహించడము జరుగుతుందని చెప్పారు.

## క్రీడాకారిణికి ప్రదీప్‌రెడ్డి ఆర్థికసాయం

**- రూ.10,000 విరాళంగా అందజేత**

**మంత్రాలయం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన క్రీడాకారిణి ముస్కాన్‌కు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి గురువారం రూ.10,000 ఆర్థికసాయం చేశారు. ఎమ్మిగనూరులోని స్వగృహంలో ఈనగదును అందజేశారు. జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికై ముస్కాన్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో సమాచారం తెలుసుకున్న ప్రదీప్‌రెడ్డి ఈ నగదును అందజేశారు. అదేవిధంగా టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సైతం క్రీడాకారిణికి రూ.5000 ఆర్థికసాయం చేశారు. జనవరి నెలలో జరిగిన అండర్-14రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఇటి బసవరాజు తెలిపారు. ఈసందర్భగా క్రీడాకారిణి తల్లిదండ్రులు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హంపయ్య, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కంబగిరిస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మురళీధర్‌రెడ్డి ప్రతాప్‌రెడ్డి

**అవుకు, ఏప్రిల్10, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కునుకుంట్ల గ్రామ పరిధిలో ఉన్న ఎర్రమల్ల కొండల్లో వెలసిన శ్రీ శ్రీ లక్ష్మి కంబగిరిస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గూడాల మురళీధర్‌రెడ్డి, గూడాల ప్రతాప్‌రెడ్డి, బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి, అవుకు ఎస్ఐ రాజారెడ్డిలు గురువారం పరిశీలించారు. ముందుగా వారు దేవాలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడాల మురళీధర్‌రెడ్డి, గూడాల ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ శ్రీశ్రీ లక్ష్మికంబగిరి స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందిలేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు బలగోటేశ్వరస్వామి రథోత్సవం

**- ఏర్పాట్లు పూర్తి చేసిన గ్రామపెద్దలు, నిర్వాహకులు**



**హాలహర్వి, ఏప్రిల్10, ప్రభాతవార్త;** మండలంలోని విరుపాపురం గ్రామంలో శనివారం శ్రీ బలగోటేశ్వరస్వామి రథోత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, నందికోలు, ఖడ్గ ప్రదర్శన, పల్లకిసేవ తదితర సాంస్కృతి సంప్రదాయ పూజలు చేస్తారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రథోత్సవానికి పూజలు చేసి రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగుతారు. అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగుతారు. రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్నదాన కార్రకమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 12న రథోత్సవం, 13న లంకా దహనం, 14న బొమ్మల ఆట తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఎస్సీకార్పొరేషన్ రుణాలకు ధరఖాస్తు చేసుకోండి

**కల్లూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరం బ్యాంకు నుండి సబ్సిడితో వున్న రుణాలు పొందేందుకు స్వయం ఉపాధి పథకాలు ఎస్సీకులాల వారికి కర్నూలు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను జిల్లా కలెక్టరు కల్లూరు మండలం మరియు మున్సిపాలిటి బ్యాంకు బై బ్రాంచివారిగా అమోదించడం జరిగిందని తెలిపారు. ప్రతియూనిట్‌కు రూ.3 లక్షలు దీనిలో సబ్సిడీ 60 శాతం, బ్యాంకు లోన్ 35శాతం, లబ్దిదారుని వాట 5 శాతం ఉంటుందన్నారు. టైపు-2లో రూ.3 లక్షల పైనా సబ్సిడీ 40 శాతం, బ్యాంకు లోన్ 55 శాతం, లబ్దిదారుని వాట 5 శాతం ఉంటుందన్నారు. టైపు-3లో రూ.10 లక్షలకు పైగా రుణానికి సబ్సిడీ 40 శాతం, బ్యాంకు లోన్ 55 శాతం, లబ్దిదారుని 5 శాతం ఉంటుందన్నారు. వివిధ వృత్తులలో రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకు సబ్సిడీ నియమ నిబంధనల ప్రకారం యూనిట్ గ్రాంట్ చేయబడునని ఎస్సీ అభ్యర్థులకు తెలియజేశారు. వయసు 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉన్నవారందరు 2025-26 ఆర్థికసంవత్సరానికి సంబంధించి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ 14-04-2025 నుండి 10-05-2025 వరకు మీ యొక్క పూర్తివివరాలు అన్‌లైన్‌లో సంబంధిత మండల, మున్సిపాలిటీల్లో నమోదుచేసుకోవాలన్నారు. అన్‌లైన్ దరఖాస్తు కొరకు అధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణపత్రం, విద్యార్హత సర్టిఫికెట్లు, పాస్‌పోర్టుసైజు ఫోటోలు తీసుకొని అన్‌లైన్ చేసుకోవాలని ఎస్సీకార్పొరేషన్ ఈడి తులిసిదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్సీపీ అధినేతను కలిసిన గడివేముల జెడ్పీటీసీ




**గడివేముల, ఏప్రిల్10, ప్రభాతవార్త;** విజయవాడలోని వైఎస్సార్సీపీ సెంట్రల్ కార్యాలయంలో నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం గడివేముల జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా, ఎంపీపీ నాగమద్దమ్మ తదితరులు కలిశారు. మండలంలో నెలకొన్న సమస్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలపై మాజీ సీఎంతో చర్చించినట్లు వారు చెప్పారు. గ్రామస్థాయిలో వైఎస్సార్సీపీ పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని మాజీ సీఎం పిలుపునిచ్చినట్లు చెప్పారు.

## వలసల నివారణకే ఉపాధి పనులు

**- ఏపీడీ పక్కీరప్ప - ఉపాధి కూలీలు కొలతల ప్రకారం చేస్తే గిట్టుబాటు వేతనం**



**హాలహర్వి, ఏప్రిల్10, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ కోసమే ఉపాధి పనులు ప్రవేశపెట్టడం జరిగిందని ఏపీడీ పక్కీరప్ప అన్నారు. గురువారం మండలంలోని నిట్రవట్టి, విరుపాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాది పనులపై కూలీలతో మాట్లాడారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ప్రతిఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లాలని సూచించారు. ఉపాధి కూలీలు రోజువారి వేతనం రూ.350 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో కూలీలు రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే పనులు చేసి వెళ్లిపోవాలన్నారు. కూలీలకు పని ప్రదేశంలో తాగునీరు, అత్యవసర వైద్యం కిట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చక్రవర్తి, టెక్నికల్ అసిస్టెంట్లు రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులను అడ్డుకున్న.. జేరుషలేం శాల క్రైస్తవులు

: జెరుశలేం ప్రార్ధనశాల వద్ద పోలీసులకు, శాల క్రైస్తవులకు తోపులాట
: జాతీయ రహదారికి సహకరించాలి..లేదా కేసులు నమోదుచేస్తాం
- సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 10, ప్రభాతవార్తః** కర్నూలు నుండి అమరావతికి 340-సి జాతీయ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాములపాడు మండలంలోని రుద్రవరం గ్రామ సమీపంలో జేరుషలేం ప్రార్ధనశాల వద్ద జాతీయ రహదారిలో ప్రార్ధనశాలకు సంబంధించి కొంత స్థలం రోడ్డు నిర్మాణానికి పోవడం జరిగింది. ఈవిషయంపై ప్రార్ధనశాలను తప్పించాలని పాస్టర్ సంసోన్ ఎఫ్రా కోర్టుకు వెళ్లడం జరిగింది. పలుసార్లు జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు, జాతీయ రహదారి పీడి, గతవారంలో ఎస్పీ, కలెక్టర్ సైతం శాల వద్దకు వచ్చి జాతీయ రహదారి పనులకు సహకరించాలని తెలిపారు. ఈక్రమంలో గురువారం ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, తహాశీల్దార్ సుభద్రమ్మ, జాతీయ రహదారి పీడి పద్మ పోలీస్ అధికారులతో రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు వెళ్లగా శాలకు సంబంధించిన క్రైస్తవులు రోడ్డు పనుల యంత్రాలకు అడ్డుపడి నినాదాలు చేశారు. పోలీసులకు, క్రైస్తవులకు తోపులాట జరిగింది. కొత్తవరకు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు వెనుతిరిగి కేసులు నమోదుచేస్తామని వెళ్ళగా క్రైస్తవులు అక్కడ బైఠాయించి ముఖ్యమంత్రి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ చర్చి స్థలాన్ని తప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చర్చికి సంబంధించి ఎలాంటి స్ట్రక్చర్‌కు ఇబ్బంది లేకుండా ఖాళీ స్థలంలోనే రోడ్డు వేస్తామని పలుసార్లు కలెక్టర్లు, అధికారులు చెప్పినప్పటికి సహకరించడం లేదని చెప్పారు. ఇది సరైన పద్దతికాదన్నారు. అధికారులు ఎన్నిసార్లు వచ్చినా పాస్టర్ సంసోన్ ఎఫ్రా ముందుకురావడం లేదని చర్చికి వచ్చే వారిని మాత్రమే ముందు వుంచి రెచ్చగొడుతున్నారని తెలిపారు. ఈవిషయంపై హైకోర్టు కూడ వారి కేసును కొట్టివేసిందన్నారు. జాతీయ రహదారికి అడ్డుచెప్పవద్దని పరిహారం సరిపోకపోతే అప్పీలు చేసుకోమన్నారు. తప్ప పనులకు అటంకం కలిగించరాదన్నారు. నిర్మాణాలకు వారు సహకరించాలని తెలిపారు. లేనిపక్షంలో రెవిన్యూశాఖ వారి ఫీర్యాదు మేరకు కేసులు నమోదుచేసి రోడ్డునిర్మాణ పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగోడులో వెలుగుచూసిన.. భారీ కుంభకోణం

: పేద కూలీల పేర్లతో క్రిడిట్ కార్డులు
: బ్యాంకు రుణాల ద్వారా సైబర్ క్రైమ్
: రూ. కోట్లలో మోసం జరిగినట్లు అంచనా

**వెలుగోడు, ఏప్రిల్ 10, ప్రభతవార్తః** దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న సైబర్‌క్రైం మోసాల లాగే వెలుగోడు పట్టణంలో భారీ కుంభకోణం, మోసం జరిగినట్లు సమాచారం. వెలుగోడు పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తనకు తెలిసిన స్నేహితుల పేర్లతో బంధువుల పేర్లతో భారీగా వివిధ బ్యాంకుల క్రిడిట్ కార్డులు వివిధ బ్యాంకుల్లో రుణాలు తీసుకొని భారీ కుంభకోణానికిపాల్పడిన సంఘటన వెలుగుచూసింది. బ్యాంకుల నుండి బాధితులకు మీ పేరు మీద లోన్ ఉంది ఎందుకు కట్టడం లేదని ఫోన్లు రావడంతో బాధితులు మోసపోయినట్లు భావించి లబోదిబోమంటూ వెలుగోడు పోలీస్‌స్టేషన్‌ను అశ్రయించారు. ఇక్కడ ఎస్ఐ లేనందున ఆత్మకూరు సిఐ వద్దకు వెళ్లమని స్థానిక పోలీసులు బాధితులకు సూచించారు. వివరాల్లోకి వెళ్లితే వెలుగోడు పట్టణానికి చెందదిన ఓ వ్యక్తి తన స్నేహితులు, బంధువుల అధార్‌కార్డులు తీసుకొని వాటి ద్వారా కొత్త స్కీమ్‌లు సృష్టించి పాన్‌కార్డులు, ఏటిఎం కార్డులు తయారుచేసుకొని హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బా ్యంకుల నుంచి ఒక్కొక్క వ్యక్తిపేరుమీద లక్ష రూపాయల నుండి 10 లక్షల వరకు రుణాలు తీసుకొని మోసంచేసినట్లు తెలిసింది. మోసపోయినవారిలో వెలుగోడు పట్టణానికి చెందిన వారు సుమారు 50 మంది నుండి 100 మంది వరకు ఉంటారని ఆత్మకూరు పట్టణానికి చెంది బాధితులు కూడ ఉన్నారని తెలిపారు. మోసం చేసిన వ్యక్తి వెలుగోడు పట్టణంలో రూ.70 లక్షలకు పైగా ఖర్చుచేసి ఇ ంటి నిర్మాణం చేపట్టినట్టు రెండు కార్లను కొనుగోలు చేశారని సుమారు కోటి రూపాయల వరకు వడ్డీలకు ఇచ్చినట్లు, మరో కోటి రూపాయలతో తన అప్పులను తీర్చినట్లుగా ప్రజల ద్వారా తెలిసింది. ఈభారీ కుంభకోణంలో బ్యాంకు సిబ్బంది హస్తం కూడ ఉండవచ్చని విశ్వసనీయ సమాచారం. ఇంత భారీ కుంభకోణం జరిగిన సంఘటనపై పోలీసులు ఏవిధంగా స్పందిస్తారో మోసం చేసిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు ఉంటాయో వేచిచూద్దాం.

## తర్తూరు జాతర రహదారి వెంట వెలిగిన వీధిదీపాలు

- వార్తా ప్రభావం



**జూపాడుబంగ్లా ఏప్రిల్ 10 ప్రబాతవార్త,:** తర్తూరు జాతర రహదారి వెంట వీధిదీపాలు వెలిగాయి. తర్తూరు జాతర వేళ..ముసిరిన చీకట్లు అనే శీర్షికన వార్తా జాతీయ దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు గ్రామ పంచాయితీ అధికారులు స్పందించారు. జాతీయ రహదారి 340సి నుండి తర్తూరు గ్రామంలోకి వెళ్లే రహదారి వెంట వీదిదీపాలు వెలగడంతో వాహనదారులు, జాతరకు వెళ్లే పాదచారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి అధ్వర్యంలో కార్యదర్శి ఖజా ఉశేన్ పర్యవేక్షణలో రహదారి వెంట వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్నారు.

## పోదుపు సంఘాల మహిళలకు అవగాహన సదస్సు




**శ్రీశైల ంప్రాజెక్టు,ఏప్రిల్10,ప్రభాతవార్త** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలంలో గల పోదుపు సంఘాల మహిళలతో గురువారంనాడు దేవస్థానం అతిదిగృహం సమావేశ భవననంలో శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.ప్రసాదరావు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోదుపు గ్రూపుల్లో జరుగుతున్న అవకతవకలపై సమావేశంలో చర్చించడం జరిగింది.పోదుపు సంఘాలకు గ్రూపు లీడర్లుగా ఉన్నవారు కొందరు సరిగా సభ్యుల నుండి వసూలు చేసిన నగదును సరిగాకట్టకపోవడం,బుక్ కీపర్లు మహిళలు కట్టిన పోదుపు డబు ్బలను సరిగా బ్యాంకు జమ చేయకపోవడం తదితర అంశాలపై చర్చించడం జరిగింది.అదే విధంగా మహిళలను ఆన్‌లైన్ మోసాలు,జాబ్‌ఫ్రాండ్స్,మ్యాట్రిమని ఫ్రాగ్స్ పట్ల జాగ్రత్తలు, బాల్యవివహాలు వాటి అనర్దాలు గురించి,పిల్లలు మరియు భర్తలు బెట్టింగ్ యాప్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై సిఐ ప్రసాదరావు పోదుపు మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలిసు సిబ్బంది రఘునాధుడు,నాగవేణి,ఏపియం మధుబాబు,పోదుపు సంఘాల మహిళ నాయకురాలు మయూరి,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## జలాశయాల గణన శిక్షణ



**నందికొట్కూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** స్తానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం 7వ చిన్న తరహా నీటి వనరుల గణన మరియు 2వ జలాశయాల గణన శిక్షణా కార్యక్రమం తహాసిల్దార్ బి.శ్రీనువాసులు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ ఉప-గణాంకాధికారి కె.రామాంజనేయులు, సూపర్‌వైజర్లు మరియు ఎన్యూమరేటర్లుకు 7వ చిన్నతరహా నీటి వనరుల గణన మరియు 2వ జలాశయాల గణనపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఏఈ గౌతం,మండల డిప్యూటి తహాసిల్దార్ సోమేశ్వరీదేవి, మండల రీ సర్వే డిటి సత్యనారాయణ,మండల ఏ.ఎస్.ఓ.హానుమంతు, గ్రామ రెవెన్యూ అధికారులు, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

## పార్టీ అధినేత జగన్‌మోహాన్‌రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహాన్‌రెడ్డిని విజయవాడలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మతో పాటు మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం విజయవాడలో తాడేపల్లిలో జరిగిన ఉమ్మడి జిల్లాల నాయకుల సమావేశానికి వీరు హాజరయ్యారు. ఈ సంధర్భంగా మండలంలోని పలు విషయాలు జగన్‌మోహాన్‌రెడ్డికి వివరించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో వాలంటీర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు శభాష్‌పురం హానుమంతు, జడ్పీటిసి పలికొండనాయక్, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి - బీసీ ఇందిరారెడ్డి

- విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలి
- సీఐ ప్రవీణ్ కుమార్



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త:** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 44వ వార్షికోత్సవ వేడుకలకు బీసీ ఇందిరారెడ్డి, బనగానపల్లె పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి పాఠశాలకు చేరుకోగానే నెహ్రూ విద్యా సంస్థల అధినేత కోడూరు హరినాథరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారులు అకాడమిక్ డైరెక్టర్ కోడూరు కమల్‌తేజారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డిలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులైన నేటి విద్యార్థులు సమాజంలో ఎటువంటి చెడు అలవాట్లకు లోనవ్వకుండా, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, తాము చదువుతున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గొప్ప గొప్ప వారి జీవిత చరిత్రలు చదవడం వల్ల వారి నుంచి స్ఫూర్తిని పొందిన వారవుతారన్నారు. పాఠశాలల్లో ప్రతిరోజు కొంత సమయం ఇందుకు కేటాయిస్తే విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నెహ్రూ విద్యా సంస్థల అధినేత కోడూరు హరినాథరెడ్డి కృషి, పట్టుదలతోనే నేడు విద్యా సంస్థలు ఈ స్థాయికి ఎదిగాయని ఆమె తెలిపారు. అనంతరం సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల ప్రవర్తనలను బట్టి విద్యార్థులు నడవడిక ఉంటుందని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆదర్శంగా ఉండాలన్నారు. పిల్లలకు మోటర్ బైక్‌లు ఇచ్చి బయటకు పంపకూడదన్నారు. జీవితం చాలా విలువైనదని చిన్న చిన్న తప్పులు చేసి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా మద్యానికి బానిసలు కాకూడదని ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. నెహ్రూ విద్యాసంస్థలు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన చేస్తూ అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్, కాటన్ వ్యాపారి నాగరాజు వ్యాపారసంస్థలు, ఇళ్లలో సోదాలు

**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్, కాటన్ వ్యాపారి బొగ్గరపునాగరాజు, అతని సోదరుడు నాగప్రసాద్‌లకు చెందిన వ్యాపారసంస్థలు, ఇంటిలో పోలీసులు సోదాలు నిర్వహిచారు. పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు ఒకేసారి ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు. బొగ్గరపు నాగరాజు సోదరులు, కుటుంబసభ్యులపై స్థిరాస్తి, వ్యాపారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు. బొగ్గరపునాగరాజు భూవివాదాల వ్యవహారాలను సీరియస్‌గా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారి. నంద్యాల జిల్లా కే ంద్రంలో పలు భూవివాదాల్లో కీలకంగా మారిన బొగ్గరపునాగరాజు. వరుస కేసుల నమోదుతో కొద్దిరోజులుగా అజ్ఞాతంలో బొగ్గరపునాగరాజు ఆయన కుటుంబసభ్యులు. పోలీసుల సోదాలకు గంట ముందు వరకు నంద్యాలలో ఉన్న నాగరాజు. నిన్నరాత్రి నంద్యాలకు చేరుకున్న నాగరాజు పోలీసుల సోదాల విషయం పసిగట్టి తన వాహనంలో కాకుండ మరో వాహనంలో పొరుగుజిల్లాకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసుల సోదాలో భారీగా బయటపడిన అగ్రిమెంట్లు. సోదాల్లో గుర్తించిన పత్రాలను పోలీసులు తమ వెంట తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత పొరుగు రాష్ట్రంలో రూ.కోట్ల విలువైన భూవివాదంలో చిక్కుకున్న నాగరాజు. పొరుగు జిల్లాకు చెందిన అధికారపార్టీ ఎంఎల్‌ఏ జోక్యంతో నాగరాజుపై పలు పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదు అయినట్లు విశ్వసనీయసమాచారం. నాగరాజుతో పాటు కుటుంబసభ్యులు, ఆయన వ్యవహారాలను చూసే మరో వ్యక్తి కోసం తెలుగురాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలకు పోలీసులు బయలుదేరి వెళ్లినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత బొగ్గరపునాగరాజు తరపున జోక్యం చేసుకున్న ఒక వైద్యుడిపై పోలీసు ఉన్నతాధికారి ఒకరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. మొత్తం మీద నాగరాజును అదుపులోనికి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు. అదుపులోనికి తీసుకుని భూ వివాదాలపై సమాచారం రాబట్టే దిశగా పావులు కదుపుతున్న పోలీసులు. బొగ్గరపునాగరాజు వ్యవహారంతో ప్రతిపక్షనేతలతో పాటు కీలకమైన రెవెన్యూశాఖలో కొందరు ఉలిక్కిపాటుకు గురవుతుండటం కొసమెరుపు.

## కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టల్స్‌పై చర్యలు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్తః** సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకుల వారు జిల్లాలో స్కూల్ పిల్లల డ్రాప్‌అవుట్‌ను నిలుపుదల చేయడానికి 35 సీజన్ హాస్టళ్ళకు 2024-25 విద్యాసంవత ్సరానికి అనుమతి ఇవ్వడం జరిగింది. సదరు సీజన్ హాస్టల్స్‌ను నిర్వహించడానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, గ్రామైక ్య సంఘాలు, స్వయం సహాయ బృందాలకు అప్పగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సదరు సీజన్ హాస్టల్స్ పనితీరును సమగ్ర శిక్షా అధికారులు, మండల విద్యాధికారులు ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలు ఇవ్వడం జరిగింది. సదరు నివేదికల అధారంగా నోటీసులు జారీచేసి వారి ఇచ్చిన సంజాయిషీలను పరిశీలించిన పిదప ఈక్రింద తెలిపిన స్వచ్ఛంద సంస్థలపై చర్యలు తీసుకోవడం జరిగింది. 7 స్వచ్ఛంద సంస్థలను బ్లాక్ లిస్టులో చేయడం జరిగింది. రూరల్ అక్టివిటి డెవలప్‌మెంట్ సంస్థ - జడ్పీహెచ్‌ఎస్-1 కోసిగి మండలం, రాగా రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటి-జడ్పీహెచ్‌ఎస్ (జి)-11 కోసిగి మండలం, సుకన్య విలేజ్ అర్గనైజింగ్-ఎంపిపిఎస్- పందికోన -1, పత్తికొండ మండలం, సుకన్య విలేజ్ అర్గనైజింగ్-ఎంపిపిఎస్ - పందికోన -11 పత్తికొండ మండలం, శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వచ్ఛంద సంస్థ జడ్పీహెచ్‌ఎస్, పెద్దహరివనం-అధోని మండలం. గజలింగేశ్వర స్వచ్ఛంద సంస్థ-జడ్పీహెచ్‌ఎస్, పెద్ద హరివనం- అధోని మండలం. శారదా పొదుపు సంఘం-జడ్పీహెచ్‌ఎస్-కలబందలపాడు-కృష్ణగిరి మండలం.

స్వచ్ఛంద సంస్థలు సమర్పించి బిల్స్‌పై కోతః

సంధ్య స్వచ్ఛంద సంస్థ - ఎంపిపిఎస్-దూదేయకొండ (5)-పత్తికొండ మండలం (20శాతం కోత) సంజీవ్‌కుమార్ స్వచ్ఛంద సంస్థ -ఎంపిపిఎస్- జూటూరు,(5) పత్తికొండ మండలం (20శాతం కోత) మారుతి స్వచ్ఛంద సంస్థ -ఎంపిపిఎస్ -జి.ఎర్రగుడి-తుగ్గలి మండలం (20శాతంకోత) మారుతి సంస్థ - ఎంపిపిఎస్-జి. ఎర్రగుడి -తుగ్గలి మండలం (20శాతం కోత) షర్మిల పొదుపు సంఘం -ఎంపిపిఎస్ -రచ్చుమర్రి-మంత్రాలయం మండలం (30శాతం కోత) వీరన్నస్వామి పొదుపు సంఘం -ఎంపిపిఎస్-మాధవరం మంత్రాలయం మండలం (30శాతం కోత) కీర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ -ఎంపిపిఎస్- కౌతాళం మండలం (15శాతం కోత) కలబంధు కళాపరిషత్ స్వచ్ఛంద సంస్థ - బూదూరు (5), మంత్రాలయం మండలం (15శాతం కోత) అంతేకాక భవిష్యత్తులో తప్పులు పునరావృతం అయితే సదరు సంస్థలను నిషేధించడంతో పాటు రెవిన్యూ రికవరీ చట్టం మేరకు బిల్లులు రికవరీ చేయబడునని వార్నింగ్ ఇచ్చారు.

## సుండిపెంట బిసి స్కూలును తనిఖీలు చేసిన ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్



**శ్రీశైలంప్రాజెక్టు,ఏ ప్రిల్10,ప్రభాతవార్త** ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతప్‌రెడ్డి గురువారంనాడు సుండిపెంటలో గల మహాత్మాజోతిబాపూల్ ఏపి బిసి వేల్ఫర్ రెసిడేన్ ్సియల్ స్కూల్ బ్యాయ్స్ పాఠశాలను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలను క్షే త్రస్థాయిలో కలియతిరిగి పరిశీలించారు.అనంతరం విధ్యార్ధులు ఎంత మంది ఉంటున్నారు,ఎ తరగతి నుండి ఎంతవరకు విధ్యాభ్యసం జరుగుతుంది అనే అంశాలపై ప్రధానాచార్యులు జవహర్‌ను వివరాలు అడిగితెలుసుకున్నారు.అనంతరం రికార్డులను తనీఖి చేసి వివరాలు అరా తీసారు.అదే విధంగా విధ్యార్దుల తరగతి గదులు,వంటశాల,బోజనశాల తదితర ప్రాంతాలను కలియతిరిగారు.ఈక్రమంలోనే స్కూల్‌లో విధ్యార్దులకు అందించే ఆహారం విధానంపై విధ్యార్దులతో స్వయనా అడిగితెలుసుకున్నారు.శ్రీశైలం మండలంలో నేడు కూడా అయా స్కూలు,అంగన్‌వాడి కేంద్రాలు తనీఖీలు చేయడం జరుగుతుంది.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా.. మెరుగైన పౌష్టికాహారం

- అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ఐసీడీఎస్ సీడీపీఓ ఉమామహేశ్వరి



**ఆదోనిటౌన్, ఏప్రిల్10, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మెరుగైన పౌష్టికాహారం అందిస్తామని, అంగన్‌వాడీల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఉమామహేశ్వరి అన్నారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని దివాకర్‌రెడ్డినగర్, కల్లుబావి, ఎన్‌టీఆర్ కాలనీ, అరులయ్యగుడి ప్రాంతాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంపై కాలనీల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులకు 1000 రోజుల సంరక్షణలో భాగంగా గర్భిణులు మొదటి రోజ నుంచి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన ఆహారం, టీకాలు, జాగ్రత్తలు, ఆరోగ్య పరీక్షలు, గంటలోపు ముర్రుపాలు, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు, ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని ప్రజలకు సూచించారు. అంగన్‌వాడీల్లో నమోదు చేసుకున్న గర్భిణీలు, బాలింతలకు బియ్యం, కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు, బాల సంజీవిని కిట్స్, అటుకులు, రాగిపిండి, చిక్కీలు, బెల్లం, ఖర్జూరాలు ప్రతినెలా అందజేస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశీలించుకోవాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది అందించే సేవలను, సలహాలు, సూచనలను పాటించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సావిత్రి, రాగిణి, వసంత, మహాదేవి, స్వయంప్రభ, ఏఎన్‌ఎంలు పద్మ, శాంతమ్మ, ఎంఎస్‌కేఎస్ శృతి,తులసి, బోయగేరి కౌన్సిలర్‌కీర్తన, కార్యకర్తలు, స్కూల్ టీచర్లు సబియా, రబియా, అలియా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సర్వే దినోత్సవం వేడుకలు

: ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్



**ఆదోని ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** జాతీయ సర్వే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ శ్రీ మోర్య భరద్వాజ్ ముఖ్య అతిథిగా హాజరై, సర్వే శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను ప్రశంసించారు. సబ్ కలెక్టర్ గారు మాట్లాడుతూ సర్వే శాఖ ఉద్యోగులు చేపడుతున్న సేవలు అమూల్యమైనవి. వారి కృషితో భూసర్వే విధానాలు మరియు భూసాంకేతిక రంగాలు నూతన దిశగా అభివృద్ధి చెందుతున్నాయి" అని తెలిపారు. అనంతరం జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సర్వేయర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శివ రాముడు, ఉప తహాశీల్దార్లు గుండాల నాయక్, పెద్దయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ వేణు సూర్య, మండల సర్వేయర్ ఈశ్వర, గ్రామ సర్వేయర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి బిసిని సత్కరించిన కేంద్రమంత్రి భూపతిరాజు



**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** పశ్చిమగోదావరి జిల్లా తణుకుపర్యటనలో భాగంగా రాష్ట్రరోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డిని గురువారం కేంద్ర భారీపరిశ్రమలు ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజుశ్రీనివాసశర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా బిసికి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా జాయింటుకలెక్టరు రాహూల్‌కుమార్‌రెడ్డి మంత్రి బిసిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైఎస్సార్సీపీ అధినేత సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**ఆదోనిలీగల్, ఏప్రిల్10, ప్రభాతవార్త;** తాడేపల్లి వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, పట్టణ మరియు మండల పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ఆదోని నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ డా.మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఆదోని నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికై పోరాడాల్సిన విధి విధానాలపై పార్టీ అధినేతతో మాజీ ఎమ్మెల్యే చర్చించినట్లు చెప్పారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపిటిసి భాస్కర్



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** ఆలూరు పట్టణ 1వవార్డు మాజీ ఎంపిటిసి భాస్కర్ ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి సమక్షంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడ్డామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంతో చాల ఇబ్బదులకు గురయ్యామని, అయినా ఎంఎల్‌ఏ విరుపాక్షి కోసం, మీకోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో వైకాపా అధికారంలోనికి వచ్చిన వెంటనే వేదవతి, నగరడోన రిజర్వాయర్లు పూర్తి చేయాలని ఎంఎల్‌ఏ సమక్షంలో మాజీ ముఖ్యమంత్రికి విన్నవించారు.